# రంగుమబ్బులు



అభాచంద్

వాళ్ళిద్దరూ ప్రేమించుకోలేదు. ఎలా ప్రేమించుకుంటారు? ఒక కాలేజీలో చదవలేదు. ఒక ఊరిలో నివసించలేదు. దూరపు బంధువులు కూడా కారు. కాకతాళీయంగా ఏ పార్కులోనో, సినిమా హాలులోనో, లేక రైలులోనో కల్సుకోనూలేదు.

ఒకరి ముఖం ఒకరు ఫోటోలోనైనా చూసుకు నెరగరు.

అతనికి దీపావళి కథలపోటీలలో ఏనాడూ ప్రథమ బహుమతి కాదుగదా చివరి బహుమతి కూడా రాలేదు. పోనీ ఏ గేమ్సులోనైనా పాల్గొని విజయం పొందాడా అంటే అతనికి క్రికెట్ గ్రౌండుకీ, ఫుట్‌బాల్ గ్రౌండుకీ ఉన్న భేదం కూడా తెలియదు.

మరి అతని ఫోటో ఎందులోనైనా ఎలా పడుతుంది?

పోనీ ఆమె ఫోటో అతడు ఎక్కడైనా చూశాడా అంటే అలాంటిదీ జరగలేదు.

ఆమె సాంఘిక సంక్షేమ కార్యక్రమాలంటే వాటిలో ఎప్పుడూ పాల్గొన లేదు.

ఏనాడూ నృత్య ప్రదర్శన అంటూ యివ్వలేదు. అసలు ఆమెకు భరతనాట్యం, కథాకళి మొదలైన వాటిల్లో లోతుగా ప్రవేశం లేదు.

పోనీ మంత్రివర్యులో విచ్చేసిన సందర్భంలో పూల మాల వేసినప్పుడు ఫోటో ఏదైనా పేపరులో పడిందా అంటే అలాంటి అవకాశం ఆమెకు రాలేదు. ఆమె స్టేజి అంటూ ఎక్కలేదు, ఎవరూ లేనప్పుడు కూడ.

కనీసం కలలో నైనా ఒకరినొకరు చూసుకో లేదు.

ఒకరినొకరు చూసుకునే అవకాశం ఏదీ?

వాళ్ళిద్దరికీ పెళ్ళయి పోయింది.

ఎలా?

అదే అంతే!

ఎలా? అంటే ఎవరూ సమాధానం చెప్పలేరు.

* * *

సూర్యుడు పశ్చిమ దిశకు ఒరుగుతున్న సమయంలో మేఘాలు రాగరంజితాలయ్యాయి. ఆ రంగులు పలు విధాలా వ్యాపించి ప్రకృతి శోభాయమానంగా ఉంది. మేఘాలు [illegible] ముసురుకుంటున్నా రంగుల్ని చూస్తూ పరవశించి పోతున్నాడు రాఘవరావు.

"ఏమండీ! కాఫీ తీసుకోండి!" అంది రాజ్యలక్ష్మి కప్‌తో కాఫీ తీసుకొచ్చి.

రాఘవరావు వినిపించుకోలేదు. యింకోసారి పిలిచింది. అయినా అతను యిటు తిరగలేదు.

ఆమె అతన్ని మనసారంగా కదిపింది. కాఫీ కొద్దిగా తొణికి అతని బట్టల మీద పడింది. తపోభంగం చెందిన ముని పుంగవుడిలా ఉగ్రుడయ్యాడు రాఘవరావు.

"నీకు బుద్ధుందా లేదా? డిస్టర్బ్ చేయకపోతే కాఫీ అక్కడ పెట్టి పోరాదు" కాస్సేపు ఒంటరిగా ఉండనివ్వలేవూ?" అంటూ ప్రక్కయింటివాళ్ళకు వినిపించేంత గట్టిగా అరిచాడు.

చిన్న విషయాన్ని అతను అంత సీరియస్‌గా తీసుకునే సరికి ఆమె బాధ పడ్డది. ఆమె ముఖం మబ్బులు క్రమ్మిన చంద్రుడిలా విషణ్ణమయింది. ఆమె కిమ్మనకుండా లోపలికి వెళ్ళింది. ఇలాంటివి ఆమెకు అలవాటే!

రాఘవరావు వేడి తగ్గిన తరువాత, చల్లారి పోయిన కాఫీ త్రాగాడు. విందుగా ఉన్న రెండో కప్పులో కాఫీ అతన్ని పరిహసిస్తున్నట్లనిపించింది.

* *

ఓ శనివారం సాయంత్రం ఆఫీసునుంచి వస్తూ దారిలో కిలకిల లాడుతూ పోతున్న ఓ జంట కన్పించింది రాఘవరావుకి, వాళ్ళు సినిమాకు కాబోలు చక్కగా ముస్తాబై వెళుతున్నారు.

అతని మనస్సు చివుక్కుమంది. అందమైన అమ్మాయి ప్రక్కనుండగా సినిమాకు వెళ్ళి ఎన్నాళ్ళయిందో!

పోనీ రాజ్యలక్ష్మిని తీసుకు వెళితేనో!

ఉత్సాహంతో యింట్లో అడుగు పెట్టాడు. ఆఫీసునుంచి ఎప్పుడూ ఆలస్యంగా వచ్చే భర్త ఆరోజు తొందరగా వచ్చేసరికి రాజ్యలక్ష్మి ఏమనూహిస్తుంది?

వంట పనిలో మునిగి ఉన్నదేమో ముఖమంతా చెమట్లు పోసి ఉంది. బట్టలు నిండా మరకలు ఉన్నాయి.

ఆమెను చూసే సరికి అతని ఉత్సాహం చప్పగా చల్లారి పోయింది.

రాజ్యలక్ష్మి టిఫిన్, కాఫీ తెచ్చింది.

మెల్లిగా భయం భయంగా అడిగింది.

"ఏమండీ! ప్రేమ సంసారం సినిమా బాగుందట. రాత్రి మన ప్రక్క యింటివాళ్ళు చెప్పారు. ఈవేళ ఆఖరు రోజుట. మనం కూడా

వెళదామా?"

ఆమెని ఎగాదిగా చూశాడు రాఘవరావు.

అరికాలిమంట నెత్తికెక్కింది.

"సినిమాలు, షికార్లు ఎక్కువైనాయి మన జీవితానికి. సినిమాకి వెళ్ళకుండా ఉండలేవూ? ప్రక్కయింటివాళ్ళు, ఎదురింటి వాళ్ళు వెళ్ళారని మనం వెళ్ళాలా" అంటూ విరుచుకు పడ్డాడు.

ఆమె నిస్తేజంగా అలాగే నిలబడి పోయింది. తన తప్పు ఏమీ లేకపోయినా భర్త అంత కర్కశంగా ఎందుకు మాట్లాడుతున్నాడో ఆమెకు అర్థం కాలేదు.

కాఫీ కప్పు తీసుకొని వెళ్ళింది నెమ్మదిగా.

అతను చూడకుండా కళ్ళు తుడుచుకుంది.

* * *

రాఘవరావు తండ్రి చంద్రశేఖరం గారు లక్షాధికారి. హైదరాబాదులో పెద్ద కాంట్రాక్టరు. ఆయనకు రాఘవరావు ఒక్కడే కొడుకు. అతను క్రమశిక్షణ తప్పకుండా పెంచాడు. ఆయన గీసిన గీటు రాఘవరావు ఎప్పుడూ చెరపడం కాదు గదా దాటను కూడా లేదు. తండ్రంటే అంత భయభక్తులున్నా అతను స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని మరచి పోలేదు!

రాఘవరావుకి మొదట్నుంచీ ప్రేమకథలన్నా ప్రేమ సినిమాలన్నా ఎడతెగని అభిమానం. 'ప్రేమే జగము, జగమే ప్రేమ' అని పాడుకుంటూ కాలం గడిపేవాడు.

ఏనాటికైనా 'ప్రేమించి పెళ్ళాడటం' అతని జీవితాశయం.

పీ. యు. సీ. చదివే రోజుల్లో అతనికి వసంత అనే అమ్మాయితో పరిచయం ఏర్పడింది.వసంత అందంగా ఉండేది. సరదాగా మాట్లాడేది..ఆమెతో పరిచయం బలమయి ప్రణయానికి దారితీసింది. ఇద్దరూ పెళ్ళి చేసుకుందామనుకున్నారు.

రాఘవరావు తండ్రి అంగీకారం తీసుకొని ఆమెను పెళ్ళి చేసుకుందామనుకున్నాడు. అతనికి తండ్రి ఒప్పుకుంటాడనే ధైర్యముంది. తమతో సమాన స్థాయి హోదా గలకుటుంబం.

కులాలు కూడ వేరు కాదు. చదువుకుంది. పైగా అందంగా ఉటుంది.

తనతండ్రికి యీ విషయం చెబుతామని రాఘవరావు అనుకొంటుండగా ఆమెకు టైఫాయిడ్ రావటం, అది డబుల్ టైఫాయిడ్ కావడం జరిగింది.

జబ్బునుంచి కోలుకునేసరికి వసంత పీలగా తయారయింది. యిదివరకటి అందం, ఉత్సాహం అన్నీ హరించి పోయాయి. జుట్టు కూడ కొంత ఊడిపోవటంతో ఒక్కసారి ఆమె వయసు పది సంవత్సరాలు పెరిగినట్లుగా కనిపించింది.

రాఘవరావుకి ఆమెమీద ప్రేమ సన్నగిల్లింది. ఆమెను తప్పించుకు తిరగసాగాడు. చివరకు ఆమె చదువు మానుకొని స్వగ్రామం వెళ్ళి పోవటంతో అతని జీవితంలోనుంచి నిష్క్రమించింది.

రాఘవరావు ఎలాగో పీ. యు. సీ.పూర్తిచేశాడు. తరువాత తండ్రి పట్టుదల వల్ల ఇంజనీరింగు కాలేజీలో చేరాడు. ఒయాసిస్సులు కూడ లేని ఎడారిలాంటి యింజనీరింగు కాలేజీలో చదువుతూ ఉన్నా [illegible] అతను తన అన్వేషణ సాగిస్తూనే వున్నాడు.

అతని రూముకెదురుగా ఉన్న మేడమీద జలజ అని ఒక అమ్మాయి ఉండేది. ఆ అమ్మాయి అన్నయ్య రాఘవరావు క్లాసుమేటు. ఆ పరిచయంతో వాళ్ళ యింటికి వెళుతుండేవాడు.

జలజ పీ. యు. సి. చదువుతుండేది. రాఘవరావుతో చాల చనువుగా సరదాగా ఉండేది. ఏవిషయం కావలసినా నిర్మొహమాటంగా అతన్ని అడిగేది.

జలజ పెద్ద అందగత్తె కాదు. కాని ఆకర్షణీయంగా ఉండేది. ఎప్పుడూ అందంగా అలంకరించుకొని ఉండేది. మేకప్పు లేకుండా బయటకు వచ్చేది కాదు.

చిలిపిగా మాట్లాడుతూ, కొంటె చేష్టలు చేస్తూ కన్పించే జలజకి రాఘవరావు మనసులో ప్రవేశం లభించింది. అది బాగా బలపడి ఒకరిని విడిచి ఒకరు ఉండలేని స్థితికి దారి తీసింది.

ఆమె కుటుంబ వివరాలు అతనికి తెలియవు. ఆవిషయం కదిలించి ఆమెతో పెళ్ళి విషయం మాట్లాడుదాం అనుకుంటున్నాడు రాఘవరావు.

ఒకరోజు జలజ కాలేజీ నుంచి రిక్షాలోయింటికి వస్తుండగా రిక్షా బోల్తాపడి ఆమెకుగాయాలు తగిలాయి.

కొన్నాళ్ళకు గాయాలు నయమైనాయి. కాని కుడికాలు కుంటి అయిపోయింది.

యిదివరకటిలా చిలిపి చేష్టలు, కొంటె మాటలు అన్నీ తగ్గి పోయినాయి.

ఎప్పుడూ ఏదో సీరియస్‌గా ఆలోచిస్తుండేది. చలాకీతనం అంతా పోయింది. అలంకారం మీద కూడ శ్రద్ధ తగ్గింది.

రాఘవరావుకి ఆమె పైన ప్రేమ తగ్గిపోయింది. చివరకు ఆరూము ఖాళీ చేసి వేరేచోట తీసుకున్నాడు.

అతని మనస్సు వికలమైంది. ఎలాగో యింజనీరింగు పూర్తి చేశాడు.

తరువాత పని నేర్చుకుంటానికి మద్రాసులో ఓ 'ఫరమ్'లో చేరాడు. ఆఫరమ్ ప్రొప్రయిటర్ చంద్రశేఖరంగారి క్లాసుమేటు. అందువలన అతనికి ఎలాంటి యిబ్బంది కలుగ లేదు.

తండ్రి ఎన్నో సార్లు పెళ్ళిప్రస్తావన తెచ్చాడు. కాని యేదో సాకు చెప్పి తప్పించుకునేవాడు.

మద్రాసులో జీవితం హాయిగా ఉండేది. ఫ్రెండ్స్‌తో బాగా కాలక్షేపం అయ్యేది. రోజూ బీచ్‌కో, పార్కుకో లేక సినిమాకో వెళుతూండే వారు.

అతని అన్వేషణ సాగుతూనే ఉంది. తనని వలచి వలపించ జేసుకొనే స్త్రీ కోసం అతను పరిశోధించ సాగాడు.

ప్రేమించకుండా పెళ్ళి చేసుకోవటం అంటే అతనికి అనాగరికంగా అనిపించేది. చివరకు ఆ ఊహ కూడ అతనికి బాధ కలిగించేది.

ఒకరోజు అర్జంటుగా బయలు దేరి రమ్మని తండ్రి దగ్గరనుంచి టెలిగ్రాం వచ్చింది రాఘవరావుకి. ఆదరా బాదరా హైదరాబాదు వెళ్ళాడు. అతను వెళ్ళేటప్పటికి పెళ్ళిచూపులు ఏర్పాటు చేశారు.

పిల్ల తండ్రి వెంకటరావుగారు మంచి స్థితిమంతులు. విజయవాడలో ఆయనపేరు తెలియని వారుండరు. మినిష్టీరియల్ లెవల్‌లో కూడ పరపతి గలవారు.

వెంకటరావుకి రాజ్యలక్ష్మి ఒక్కతే కూతురు. అదీ గాక ఆమె చదువుకొన్నదీ, అందమైనదీ అవటం వల్ల చంద్రశేఖరం గారికి ఆ సంబంధం బాగా నచ్చింది.

రాఘవరావు అభిప్రాయం అడిగాడు తండ్రి. యధాప్రకారం ఏదో సాకు చెప్పి వెళ్ళిపోయాడు రాఘవరావు. కాని యీసారి తండ్రి వూరుకో లేదు.

ఆ సంబంధం గురించి చెప్పింది చెప్పకుండా అరగంట చెప్పారు. ఆ పెళ్ళి చేసుకోవటం వల్ల కలిగే ప్రయోజనాలు, చేసుకోకపోవటం వల్ల కలిగే యిబ్బందులుచెప్పి, చివరకు అతని నిర్ణయం రెండు మూడు రోజులలో చెప్పమన్నాడు.

కాని ఆయన మాటలలో ఆపెళ్ళి చేసుకో వలసిందే అన్న నిర్ణయం స్పష్టమైంది.

తండ్రిని ఎదిరించి మాట్లాడే ధైర్యం అతనికి మొదట్నుంచీ లేదు. అతను ఏమీ చెప్పలేని సంధిగ్దావస్థలో ఉండగా అతని మౌనాన్ని అంగీకారంగా కొన్నాడు తండ్రి.

అతనిపెళ్ళి వైభవంగా జరిగింది.

పెళ్ళి అయిన తర్వాత రాఘవరావుకి ఏదోవెలితిగా అనిపించింది. తన జీవితాదర్శం నెరవేరలేదన్న అశాంతి, అసంతృప్తి అతన్ని తీవ్రంగా బాధించాయి.

యీ బాధ అతన్ని రాజ్యలక్ష్మికి [illegible] చేసింది.

రాజ్యలక్ష్మితో అతను సన్నిహితంగా ఉండ లేక పోయాడు. వీలైనంత వరకు ఆమెకు దూరంగా ఉండసాగాడు.

యిద్దరు వేరుగా మద్రాసులో కాపురంపెట్టిన తరువాత కూడా అతనిలో ఏమి మార్పు రాలేదు.

తన బాధ ఆమెతో చెప్పలేదు. పోనీ, ఆమెను సరిగా ఆదరించనూ లేదు.

అతని ప్రవర్తన ఎంత బాధ పెడుతున్నా అతని ఆదరణకి పాత్రురాలు కావాలని శతవిధాలా ప్రయత్నించింది. కాని ఏం లాభం?

* * *

"శ్రీవారికి,

నమస్కారములు

అందరి స్త్రీల లాగానే నాకు కొన్ని కోరికలున్నాయి. ఆశలున్నాయి. అనురాగాన్ని, ఆప్యాయతని అందించే భర్తయితే చాలు నా కనుకున్నాను.

మీ జీవితంలో ప్రవేశించగలిగాను గాని మీ మనస్సులో స్థానం సంపాదించుకోలేక పోయాను. అది నాదురదృష్టం.

తెలిసిగాని, తెలియక గాని నేనేమి అపరాధం చేయలేదు. నాతో మాట్లాడడానికి విముఖత్వం కనబరిచే మీ మనస్సును నేనెలా అర్థం చేసుకో గలను.

ప్రతి ప్రశ్నకు ఏదో జవాబు ఉంటుంది.ప్రతి సమస్యకు ఓ పరిష్కారం అంటూ ఉంటుంది.

నన్ను అనుక్షణం కలచివేస్తున్న యీ జీవిత

సమస్య ఎలా పరిష్కార మవుతుంది?

తీయని కలలతో వైవాహిక జీవితంలోకి ప్రవేశించాను. మీతో మధురమైన క్షణాలు గడపాలని ఉవ్విళ్ళూరాను.

కాని భార్య భర్తలమధ్య ఉండే అనుబంధం గాని, కనీసం మానవుడికి మానవుడికి మధ్య ఉండే ఆదరణకూడా మీదగ్గరనుండి లభించలేదు.

దీనికి ఎవరు బాధ్యులు ?

మధురమైన మమతలతోమాటలతో నిండవలసిన ఉత్తరాలు యిలా ప్రశ్నలతో సమస్యలతో ఉండవలసి వచ్చినందులకు చాల బాధగా ఉంది.

మీకు యీ అభాగ్యురాలి ఆవేదన విసుగు పుటిస్తుందేమో!

మానవ సహజంగా నేనేదైనా పొరపాటు చేసి ఉండవచ్చు. కాని నా పొరపాటేదో చెప్పకుండా మీరు మధనపడుతూ, నన్ను క్షోభపెడుతూ యిలా ఎంత కాలం గడుపుతారు?

నేనేమిచేసి మిమ్మల్ని ప్రసన్నులుగా చేసుకోలనో సెలవిస్తే ధన్యురాల్ని.

మీ అనురాగానికి, ఆప్యాయతకు నోచుకోని,
మీ
రాజ్యలక్ష్మి."

ఉత్తరం చదవడం ముగించాడు రాఘవరావు. ఒక్క క్షణంగుండెలో కలుక్కుమంది. ఆఉత్తరం గురించి ఆలోచించకూడ దనుకున్నాడు.

కాని మరుపుకు రావడం లేదు. చివరకు జవాబు వ్రాయకుండా ఉండలేక పోయాడు.

'డియర్ రాజ్యలక్ష్మీ, నీవు వ్రాసిన ఉత్తరం అందినది. జీవితంలో ఎన్నో ఆశయాలుంటాయి ఏదైనా ఆశయం నెరవేరనప్పుడు కొంత అసంతృప్తి ఆవేదన కల్గటం సహజం.

యిప్పుడు నా పరిస్థితి అలాగే ఉంది.

అందువలన మానసికంగా నేను దెబ్బ తిన్నాను.

పరిహాసానికి కూడ ఎవరినీ బాధించని నేను నీ మనస్సు నొప్పించానంటే నాహృదయం ఎంత గాయపడిందో అర్థం చేసుకోగలవు.

పెళ్లికి తర్వాత ప్రేమించమని కొందరు సలహా యిచ్చారు. ఎంత ప్రయత్నించినా అది నావల్ల

# రంగుమబ్బులు...

కాలేదు. అదిఒక బాధ్యత అవుతుందేమోగాని, భావన గాదని నా అభిప్రాయం.

అది తప్పని తెలిసిన నాడు తప్పక మార్చుకుంటాను.

యింతకన్నా యిప్పుడు నేనేమి వ్రాయగలను! చేయని నేరానికి శిక్ష ననుభవిస్తున్న నిన్ను చూసి నాకు జాలిలేదనుకోకు. నా యీ అన్యాయాన్ని సహించగలిగావు. అది నీ క్షమాగుణానికి ఉదాహరణ. నా బాధని సహృదయంతో అర్థం చేసుకొంటావని ఆశిస్తూ,

రాఘవరావు"

ఆ ఉత్తరానికి వెంటనే జవాబు వచ్చింది.

ఆత్రంగా చదివాడు.

'శ్రీవారికి,
నమస్కారములు."

మీరు జవాబు వ్రాయరనుకున్నాను. మీ ఉత్తరం చూసి నా ఆనందం ఏమని వర్ణించను!

మన సమస్య పరిష్కారమైనా కాకపోయినా కారణం తెలిపి, ఒక విధంగా నా హృదయభారం తీర్చారు.

నెరవేరని ఆశయాలకు జీవితాన్ని వ్యర్థం చేసుకోవడం అవివేకత అని నేనంటే మీకు కోపం వస్తుందేమో!

నాకు చిన్నప్పటినుంచి మెడిసిన్ చదవాలని అభిలాష. కాని నేను చదవలేక పోయాను. అందుకోసం నేను ఏ నాడూ బాధపడలేదు.

పెళ్ళయిన తర్వాత ప్రేమించటమంటే అది బాధ్యతన్నారు. కనీసం బాధ్యత నిర్వర్తించవలసిన అవసరం మీకు ఉందికదా!

వివాహమనేది ఒక పవిత్ర వ్యవస్థ. అది పదిలంగా కాపాడవలసిన బాధ్యత యిద్దరిపైనా ఉంది. ఒకరు తెంచుకోతలచినా తెగని బంధం అది.

మీ అభిప్రాయాలు మార్చుకోమని చెప్పటం నా అభిమతంకాదు. నాకోసం మీరుకూడ ఒక్క క్షణం ఆలోచిస్తే చాలు. నాన్నగారికి అనుమానం రాకుండా ఏదో కారణం చెప్పగలను.

వారిమీద జాలితోనో, పెద్దవాళ్లమీద భయంతోనో నన్ను తీసుకు వెళ్ళాలనుకోకండి. మీనుంచి నేను కోరేది జాలి. సానుభూతిగాదు. నేను ఆశించేది మీ అనురాగం, ఆప్యాయత!

మీ జీవితంలోకి అవసరమైననాడు, నేను లేకుండా మీరు ఉండలేననుకున్ననాడు మాత్రమే తిరిగి మీ జీవితంలోగి వస్తాను.

ఆమధుర క్షణాలకోసం నిరీక్షిస్తూ ఉంటాను.

మీ ఆత్మీయత, ఆప్యాయతకోసం తపించే, మీ
రాజ్యలక్ష్మి.

భారంగా ఉత్తరం చదివాడు రాఘవరావు. ఆలోచిస్తూ అలాగే ఉండిపోయాడు.

ఎవరో అతన్ని పిలిచారు. ఉలిక్కిపడి చూశాడు. అతను రాజా.

రాజా ఎంతో అదృష్టవంతుడు. అతను ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు. భార్యాభర్తలిద్దరూ ముచ్చటగా కలసి తిరుగుతుండేవారు. ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. తను చేయలేనిది రాజా సాధించాడు. ఎందుకో యీ మధ్య రాజా తనదగ్గరికి రావటంలేదు.

మనిషి అదోలా ఉన్నాడు.

అతన్ని పలకరించాడు.

అతను విరాగిలా మాట్లాడాడు.

"ఏమిటోరా? మనం ఎన్నో వూహించుకుంటాం ఏమేమో కలలు కంటాం! అవి నెరవేరకపోతే విరక్తిని పెంచుకుంటాం.

అనుకున్నదన్నీ జరిగినా అనుభవించటానికి అదృష్టం ఉండొద్దూ ! నేను, శారద ప్రేమించి పెళ్లి చేసుకున్నాం. కొన్నాళ్ళు ఎంతో హాయిగా గడిపాం. తరువాత, మా మధ్య మనస్పర్ధలు వచ్చాయి. ప్రతి చిన్న విషయానికి నాతో కీచులాడేది. నేనేదైనా కోపముతోఅంటే ఆమె సహించేదికాదు. ఎదిరించి మాట్లాడేది. చివరకు ఇవ్వాళ చెయ్యికూడా చేసుకున్నాను. ఆమె తిరిగి పుట్టింటికి వెళ్ళిపోయింది."అంటూ దీర్ఘంగా నిటూర్చాడు రాజా.

రాఘవరావు ఏం మాట్లాడలేదు. అతని మనస్సులో ఏదో సంఘర్షణ బయలు దేరింది.

* * *

రాఘవరావు నాల్గురోజుల్నుంచీ లేవటం లేదు. ఒంట్లో నీరసంగా ఉంటోంది. ఒంటరిగా ఉండటం వల్ల మరీ విసుగ్గా ఉంది. తండ్రికి యీ విషయం రాద్దామంటే ఆయనెక్కడ కంగారు పడతాడో అని రాయలేదు.

అదిగాక ఆయనకు రాజ్యలక్ష్మిని పుట్టింటినుంచి తీసుకు రావటంలేదని కోపంగాఉంది. ప్రతి ఉత్తరంలోనూ ఆ విషయం ప్రస్తావిస్తూనే ఉన్నాడు.


యిప్పుడు యీ స్థితిలో తననుచూస్తే అసలు వూరుకోడు. వెంటనే రాజ్యలక్ష్మి వచ్చే ఏర్పాట్లు చేస్తాడు. అదీ తన భయం!

కాఫీ త్రాగుదామని ఫ్లాస్కు తీశాడు. ఖాళీగా ఉంది. సమయానికి పనిమనిషికూడ లేదు.

నీరసంతో అలాగే ఉండిపోయాడు.

ఎదురుగా రాజ్యలక్ష్మి ఫోటో నవ్వుతూ కనిపించింది. ఆ నవ్వులో సానుభూతి ఉంది. ఆవేదన చల్లార్చగల వెన్నెల ఉంది.

ఆమె దగ్గరనుంచి ఉత్తరం వచ్చి చాల రోజులైంది. తాను జవాబు రాయడు. ఆమె మాత్రం



# 18 క్లూలకు తెలుగు అనువాదం

1. మానవ చిత్తం సందర్భంలో, అదిపలు విషయసమ్మిళితం మరియు చిక్కయినదైనప్పటికీ అనంత అనుయోజనకు/పరివర్తనకు యోగ్యమైనది.

2. జీవితంలో దివ్యత/మధురత అనుభవ సిద్ధిగా ప్రాప్తించుట సదాచారం వల్లనే అయివున్నది.

3. జీవితమును ఆనందదాయకం/సహనయోగ్యముగా చేయునది చిత్తమును అట్లు తయారు చేసే శిక్షణ, మరియు ఆ (శిక్షణ) దానిని సంభవనీయమొనరించే నేర్పును సాధింపగలిగిస్తుంది.

4. గొప్పసంఘటనలు/ఆందోళనలు మానవ హృదయాల్లో అత్యధిక అశాంతిని సృష్టించితీరును.

5. అన్నిధర్మములు శుద్ధత, సహనశీలత, దయాభావం, మరియు నిజాయితీని/నమ్రతను ఉపదేశించ ఉద్ఘాటించును.

6. సోమరి హృదయాలు మాత్రమే ఒంటరిపాటు/బడలిక చింత పాలగును.

7. విజ్ఞానం మనకు చాల తరచుగా మనోకల్పనా శ్రేణిని ప్రవేశపెట్టే భౌతికపదార్థ/ప్రకృతియొక్క గూఢ జ్ఞానమును సమకూర్చుచున్నది.

8. ప్రపంచంలో సగంకంటే ఎక్కువ భాగం రాజనీతిలో తారుమారుకు/అశాంతికి కారణం ప్రభుత్వములందలి కార్యాచరణ పద్ధతులు ఈనాటి ప్రపంచ పరిస్థితులకు బొత్తిగా తగియుండక పోవుటయే.

9. ఏ వ్యక్తియైనా మంచితనంగా/బుద్ధిమంతంగా ఉన్నంతవరకు సమమానంగా నుండును.

10. రాజనీతి/అధికారశక్తి వివేకాచరణకు ఆధీనకరచేయడల జీవితమును సమృద్ధిపూర్ణమొనరించుటకున్ను భూలోక వైఖరిని మార్చుటకు ఉపయోగించబడగలదు.

11. పేదరికం/వాస్తవతయొక్క విడువని ఒత్తిడియె మానవునియందుగల అనేక విశిష్ట భావనలను హీనపరచుటకు దారితీస్తుంది.

12. మన స్వీయశక్తి/ప్రార్థన యందు మనకు సంపూర్ణమైన నిశ్చలనమ్మకవిశ్వాసాలు సిద్ధించినపుడు అవశ్యకమైన ప్రథమ సుగుణముగనిర్భీతిలభ్యమగును.

13. యువకజనులు, స్వేచ్ఛాచరణకు విడువబడినయెడల ఆశ్చర్యకరంగా బుద్ధిమంతులు/బాధ్యులు అగుదురు.

14. ఆత్మయొక్క అమరత్వమందు విశ్వాసానికి మూలం మానవుని ఆధ్యాత్మిక స్వభావమందున్నది మరియు ఆత్మయొక్క అమరత్వ మనోనిబ్బరత ధర్మము/అనావశ్యకతయై వున్నది.

15. ధర్మం సామాజిక/ఆత్మశక్తి గలది కాకపోతే అది శూన్యం.

16. మనస్ఫూర్తత/క్రీడ పిల్లలయొక్క మనోశక్తులన్నిటిని వికసింపజేయును.

17. జనసమూహాలు ఐతిహాసిక సాంప్రదాయాలు/సత్యములకు బాహ్యమున తమ ఆదర్శములను సాధింపజాలరు.

18. తమ పనులయందు అసంతుష్టిగల జనులు తమ జీవితంలో అవశ్యం దుఃఖంగా/అస్థిరముగా వుందురు.

# No. 36: 18 CLUES

1. With regard to the human mind, although it is a complex and intricate piece of mechanism, it is capable of infinite **Adaptation / Variation.**
2. The practical realisation of **the Divinity / Harmony of life** is morality.
3. Education is the cultivation of the mind to make life **Enjoyable / Tolerable** and the acquisition of skills for making it possible.
4. Great **Events / Movements** never fail to create profound restlessness in the minds of men.
5. All religions profess to preach purity, tolerance, Kindness and **Honesty / Humility.**
6. Only idle minds have time to feel **Lonely / Weary.**
7. Science offers us the mystic knowledge of **Matter / Nature** which very often passes the range of our imagination
8. More than half the political **Muddle / Trouble** in the world is probably due to the methods of work within governments which are hopelessly inadequate for the present-day world.
9. Any being so far as it is **Normal / Rational,** is social
10. If **Politics / Power** is placed under the yoke of wisdom, it could be used to enrich life and change the face of the earth.
11. The constant pressure of **Poverty / Reality** tends to destroy many of the finer feelings of man
12. When we have gained an unshakable belief in our own **Powers / Prayers,** then we shall have that first necessary virtue—fearlessness.
13. Young people, left to themselves are surprisingly **Reasonable / Responsible.**
14. The belief in the immortality of the soul has its root in man's spiritual nature and the argument for the immortality of the soul is **Religious / Superfluous.**
15. If religion is not a **Social / Soul** force then it is nothing at all.
16. **Spontaneity / Sport** leads to the flowering of all the faculties of the child.
17. The masses cannot find their ideal outside the historical **Traditions / Truths.**
18. Poeple who are unhappy in their work are essentially **Unhappy / Unsteady** in their life.

గమనిక: పై క్లూలు భారతీయగ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తోపాటు లెట్ క్విక్ వీక్లీలో ప్రచురించబడును.

# రంగుమబ్బులు...

ఎలా వ్రాస్తుంది? ఆమె కెంత అభిమానమో తనకు తెలియదా!

తను తల పెటుకు కూర్చుంటే ఆమె విలవిలలాడి పోయేది. ఆదరంగా పలకరించకపోయినా, చిరాకు, ఈసడించుకున్నా కూడ బాధపడకుండా తనకు కావలసినవన్నీ సమకూర్చేది.

ప్రేమ ప్రేమ అని స్పందించే తన హృదయం ఆమెపట్ల అంత కర్కశంగా ఎందుకు మారిపోయేది?

రాజ్యలక్ష్మి యింట్లో తిరుగుతూ ఉంటే యిల్లు ఎంతో కళకళలాడుతూ ఉండేది. ఎంతో అందంగా అలంకరించేది.

ఆమె వెళ్ళినదగ్గర్నుంచీ యిల్లంతా చిందరవందరగా తయారయ్యింది. పెన్ను దగ్గర్నుంచి పిన్ను వరకు అన్నీ వెతుక్కోవలసిందే!

హోటలు భోజనంతో తన ఆరోగ్యం పాడయింది. తను చాల చిక్కిపోయాడు.

కమ్మని భోజనం తిని ఎన్నాళ్ళయిందో!

రాజ్యలక్ష్మి వంట ఎంతబాగా చేసేది. కాని తను రోజూ ఏదో వంక పెట్టేవాడు. యిప్పుడు తెలుస్తోంది తను ఎంత మూర్ఖంగా ప్రవర్తించేవాడో!

ఆమె లేని వెలితి కొట్టొచ్చినట్లు ప్రతివిషయంలోనూ కన్పడుతోంది. ఎవరన్నా జంటగా ముచ్చటగా మాట్లాడుకుంటూ పోతుంటే ఒంటరితనం తనని అపహాస్యం చేస్తున్నట్లనిపించేది. రాత్రులు ఒంటరిగా గడపటం దుర్భరంగా ఉంది. వెన్నెలరాత్రులు తనని పరిహసిస్తూ గడచిపోతున్నాయి.

మనసు పరిపరివిధాలా పోతోంది. విశ్రాంతి లేని తను ప్రేమప్రేమ అని పరితపించటంలో అర్థం లేదు.

అందంగా ఉందని వసంతను ప్రేమించాడు. ఆమెలో అందం పోగానే తన ప్రేమకూడా తగ్గిపోయింది. అలాగే చలాకీగా, సరదాగా ఉంటే జలజను ప్రేమించాననుకున్నాడు. చివరివరకూ ఆమెను కూడా ప్రేమించలేక పోయాడు.

వాళ్ళులేకపోతే తను జీవించలేననుకొన్నాడు. కాని యిపుడు వాళ్ళు జ్ఞాపకానికి కూడ అందనంత దూరానికి పోయారు తన మనోపథంలో వాళ్ళ నీడ కూడ ఎక్కడా పడటం లేదు.

అదంతా ప్రేమ అనుకొనేవాడు తను. కాదు అది అంతా భ్రమ. యవ్వనంలో ఉన్న స్త్రీ పురుషులలో కలిగే ఒక ఆకర్షణ, ఆవేశం.

తను నిజంగా ప్రేమించినట్లయితే అది ఒకరికే పరిమితమయ్యేది. విశాలంగా ఉండేది. తారసిల్లిన ప్రతి అందమైన అమ్మాయి మీదకు మనస్సు పోదు.

బుద్ధి చాంచల్యంతో యిన్నాళ్ళు రాజ్యలక్ష్మిని నిర్లక్ష్యం చేశాడు. తనన అంతగా ఆరాధించిన ఆమెను దూరం చేసుకున్నాడు.

ఆమె లేకుండా తను జీవించలేడు. ఆమె తన జీవితానికి ఎంతో అవసరం.

అతని మనస్సు తేలికపడింది. వెంటనే ఫోను అందుకున్నాడు.

ఆకాశం నిర్మలంగా ఉంది. రంగులు విడిపోయి తెల్లని మేఘాలు స్వచ్ఛంగా మెరుస్తున్నాయి.